జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 4-09-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 119 పేజీలు: 8 వెల : రూ.7


# ఉద్దానంలో.. చిగురిస్తున్న ఆశలు




* కిడ్నీ వ్యాధి పరిశోధనలో కదలిక
* అమెరికా నుంచి వచ్చిన వైద్య బృందం
* 'ది గ్లోబల్ ఇనిస్టిట్యూట్' సిబ్బందికి ఐదు రోజుల పాటు శిక్షణ ప్రారంభం
* 120 టెస్టింగ్ కిట్లతో నమూనాల పరీక్షలు



**పలాస, సెప్టెంబరు 3 (వార్త):** ఉద్దానం అంటేనే ఉద్యానవనం.. పేరుకు. తగ్గట్టుగానే ఈ ప్రాంతంలో ఒక వైపున సముద్రతీరం. మరోవైపు కొబ్బరి, జీడి, మామిడి, పనస తోటలు. ఇంకోవైపు నాగావళి, వంశధార, మహేంద్ర తనయ వంటి జీవనదులతో సస్యశ్యామలంగా ఉండడంతో ఈ ప్రాంతానికి ఉద్దానం అనే పేరు వచ్చింది. అయితే ఆకుపచ్చని ఉద్దానంలో కిడ్నీ మహమ్మారి ఎన్నో ఏళ్ల నుంచి ఉద్దానవాసులను వణికిస్తోంది. అంతుపట్టని ఈ వ్యాధితో ఈ ప్రాంత ప్రజలు అల్లాడిపోతున్నారు. జిల్లాలోని వజ్రపు కొత్తూరు, సోంపేట, కంచిలి, కవిటి, ఇచ్ఛాపురం, పలాస, మందస మండలాలకు సంబంధించి కిడ్నీ వ్యాధితో నిత్యం ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. డయాలసిస్ చేసుకుని ప్రాణాలను కాపాడుకుంటూ వస్తున్నారు. రెండు దశాబ్దాల నుంచి ఇప్పటివరకు సుమారు 30 వేల మంది వరకు ప్రాణాలు కోల్పోయారని ప్రభుత్వ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం వేలాది మంది ఈ వ్యాధితో బాధపడుతున్నారు. అయితే గత ప్రభుత్వం కాశీబుగ్గలో కిడ్నీ రీసెర్చ్ ఆసుపత్రిని కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నిర్మాణం చేశారు. ఈ ఆస్పత్రిలో కిడ్నీ వ్యాధిపై ఇంతవరకు పరిశోధన ప్రారంభం కాలేదు. కేవలం రోగులకు డయాలసిస్ మాత్రమే ఇక్కడ అందిస్తున్నారు. రీసెర్చ్‌కు అవసరమైన వైద్యులను సైతం ఇక్కడ పూర్తిస్థాయిలో నియమించలేదు. ఇటీవల ఎమ్మెల్యే గౌతు శిరీష కిడ్నీ రీసెర్చ్ సెంటర్‌ను సందర్శించి ఇక్కడి స్థితిగతులను పరిశీలించారు. వైద్యాధికారులతో మాట్లాడారు.

## పరిశోధన ప్రారంభం

ఉద్దానం గ్రామాల్లో కిడ్నీ వ్యాధి కారకాలను గుర్తించేందుకు అమెరికాకు చెందిన కొలంబియా యూనివర్శిటీ ప్రొఫెసర్, పర్యావరణ శాస్త్రవేత్త లెక్స్‌వెన్‌గేన్ సోమవారం పలాసలోని కిడ్నీ పరిశోధన కేంద్రానికి సిబ్బందితో కలిసి వచ్చారు. కిడ్నీ వ్యాధులపై అధ్యయనం చేస్తున్న 'ది గ్లోబల్ ఇనిస్టిట్యూట్' సిబ్బందికి ఐదు రోజులపాటు శిక్షణ ఇస్తున్నారు. కిడ్నీవ్యాధి వ్యాప్తికి ఈకోలై బ్యాక్టీరియా కూడా ఒక కారణమని అనుమానిస్తున్నారు. అమెరికా నుంచి తెచ్చిన 120 టెస్టింగ్ కిట్లతో నమూనాలు సేకరించనున్నారు. ఈ వ్యాధి నిర్ధారణ పరీక్షలు పూర్తి చేయడానికి మరో రెండున్నరేళ్లు పడుతుందని శాస్త్రవేత్తలతోపాటు గ్లోబల్ ఇనిస్టిట్యూట్ వైద్యాధికారి డాక్టర్ జి.బాలాజీ చెబుతున్నారు. వీరి పరిశోధనల వల్ల ఉద్దానం కిడ్నీ వ్యాధిగ్రస్తులకు న్యాయం జరిగే అవకాశాలు ఉన్నాయని ఈ ప్రాంత వాసులు ఆశిస్తున్నారు.

## 11 నెలలుగా.. జీతాల్లేవ్

కోట్లాది రూపాయలకు ఖర్చుపెట్టి నిర్మాణం చేసినా కిడ్నీ రీసెర్చ్ ఆసుపత్రిలో అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి 11 నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు. దీంతో వారు అనేక ఇబ్బందులు పడుతున్నారు. రెగ్యులర్ అవుతుందన్న ఆశతో జీతాల్లేకపోయినా విధులు నిర్వహిస్తున్నారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈవిషయమై వారు ప్రజాప్రతినిధులతో పాటు, ఉన్నతాధికారుల దృష్టికి సైతం తీసుకువెళ్లారు. పరిపాలనపరమైన ఆమోదంలో జాప్యం కారణంగానే జీతాలు ఆలస్యం అవుతున్నట్టు కిడ్నీ రీసెర్చ్ సెంటర్ అధికారులు చెబుతున్నారు.

# తుఫాన్ నష్టం నివేదిక ఇవ్వండి



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 3 (వార్త):** తుఫాను కారణంగా జిల్లాలో కురిసిన భారీ వర్షాలతో ఎక్కడైనా ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు నష్టం వాటిల్లినా, పంట నష్టం జరిగినా వెంటనే నివేదించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయం నుంచి మంగళవారం సాయంత్రం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు అంశాలపై ఆర్డీవోలు, తహసీల్దార్, ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లతో మాట్లాడారు. మరో రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకూ 306 హెక్టార్లలో పంట నష్టం, నీటి పారుదల శాఖ పరిధిలో రూ.30 లక్షలు అస్థి నష్టం జరిగిందని, కరెంట్ పోల్ పడిపోయిన కారణంగా ఏపీఈపిడిసిఎల్ కు రూ.2 లక్షలు అస్థి నష్టం సంభవించాయన్నారు. నాలుగు ఇళ్లు, రెండు చోట్ల కల్వర్టు దెబ్బ తిన్నట్లు గుర్తించామన్నారు. కంటెంప్ట్ కేసులు కోర్టులో నమోదైన వెంటనే చొరవ తీసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ఆయా శాఖలకు సంబంధించిన కోర్టు కేసులను ప్రతిరోజు పరిశీలించాలన్నారు. అలసత్వం వహిస్తే ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందని ప్రతీ శాఖ వారి పరిధిలోని కోర్టు కేసుల జాబితాను తయారు చేసుకోవాలని, ప్రతి కోర్టు కేసుకు సంబంధించి ఈ ఆఫీస్ ఫైలు ఉండాలని, పేరా వైజ్ ... మిగతా 5లో

* మరో రెండు రోజుల్లో భారీ వర్షాలు * సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం * జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



## అధ్వాన రహదారిలో అవస్థల ప్రయాణం

(నరసన్నపేట)

నరసన్నపేట నుంచి రెడ్డికి పేట మీదుగా పారసిల్లి సుందరాపురం, జలుమూరు మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్డు గుంతలమయంగా మారింది. అమ్మో ఈ రోడ్డులో ప్రయాణమా.. అని వాహనదారులు భయపడుతున్నారు. ఎక్కడ ఏ ప్రమాదం సంభవిస్తుందో అని భయం గుప్పెట్లో రాకపోకలు సాగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నూతన రోడ్డు నిర్మించాలని వారు కోరుతున్నారు.



# శభాష్..లోతుగెడ్డ..!

■ కొత్తూరు బీసీ హాస్టల్ ప్రాంగణాల శుభ్రతకు సొంత నిధులు ఖర్చు
■ దగ్గరుండి పనులు చేయించిన వైస్ ఎంపీపీ తులసీవర ప్రసాద్
■ హర్షం వ్యక్తం చేసిన విద్యార్థినులు, గ్రామస్థులు

కొత్తూరు, సెప్టెంబరు 3(వార్త): కొత్తూరు-శ్రీకాకుళం రోడ్డులో ఉన్న పాత తహసీల్దార్ కార్యాలయం, బీసీ హాస్టల్ ప్రాంగణాల్లో రోడ్డు మీద పేరుకుపోయిన చెత్త చెదారాన్ని వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీవరప్రసాద్ తన సొంత నిధులతో తొలగించే కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. హాస్టల్‌కి విద్యుత్ సరఫరాను కూడా పునరుద్ధరింపజేశారు. హాస్టల్ విద్యార్థుల యోగ క్షేమాలను, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌కి వెళ్లేందుకు రోడ్డు సదుపాయం కల్పించమని కోరగా, త్వరలో వేయిస్తానని హామీ ఇచ్చారు. మూసేసిన హాస్టల్ తెరిపించినందుకు పిల్లలందరూ ఆనందంతో ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో లోతుగెడ్డ తాత బాబు, పడాల వెంకటకృష్ణ, లోతుగెడ్డ శశికుమార్, లోతుగెడ్డ వెంకీ, తెలుగుదేశం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బొడ్డపాడులో 70మందికి వైద్య పరీక్షలు



పలాస, సెప్టెంబరు3(వార్త): బొడ్డపాడు పంచాయతీ కార్యాలయంలోష్ట్ర& మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 70 మంది రోగులకు వైద్య పరీక్షలు చేశారు. బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. కార్యక్రమంలో పలాస పీహెచ్‌సీ వైద్య బృందం బి.వెంకటేష్, ఎస్.పావని, టి.ఆరుద్ర, ఆశ వర్కర్ మహలక్ష్మి పాల్గొన్నారు.

## విద్యార్థినులకు చట్టాలపై అవగాహన




జలుమూరు, సెప్టెంబరు3(వార్త): జలుమూరు కేవీఎన్ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం చట్టపరమైన అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. నిత్య జీవితంలో చట్టాల ఆవశ్యకతపై సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయిని ఎన్.వాసంతి వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఇప్పిలి వేణుగోపాలరావు, ఉపాధ్యాయులు నీలవేణి, రాధిక, సుశీల, ఉజ్వల, ప్రభావతి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు

# కళింగపట్నం తీరంలో నేడు, రేపు సాగర్‌కవచ్



గార, సెప్టెంబరు 3(వార్త): పోర్ట్ కళింగపట్నం మెరైన్ పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో సాగర్ కావచ్(మాక్ డ్రిల్) కార్యక్రమాన్ని బుధ, గురువారాల్లో నిర్వహిస్తున్నట్లు సీఐ బి.ప్రసాదరావు, ఎస్ఐలు బాలకృష్ణ, మహాలక్ష్మి మంగళవారం తెలిపారు. గతంలో ముంబైలో కొంతమంది అగంతకులు సముద్ర మార్గం ద్వారా వచ్చి, దాడికి పాల్పడిన విషయం తెలిసిందే అన్నారు. అటువంటి పరిణామం మళ్లీ తలెత్తకుండా ఈ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. దీనిపై తీర ప్రాంత ప్రజలకు అవగాహన, వారికి భద్రత కల్పించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దే శం అన్నారు. కార్యక్రమంలో జిల్లా పోలీసు యంత్రాంగం, పోర్ట్ కళింగ పట్నం మెరైన్ సిబ్బంది పాల్గొంటార న్నారు.

## ఈ పంట నమోదు



నరసన్నపేట, సెప్టెంబరు 3(వార్త): నరసన్నపేట మండలంలో ఈ పంట నమోదు చేస్తున్నామని ఏవో సునీత తెలిపారు. యారబాడు రైతు సేవా కేంద్రాన్ని మంగళవారం ఆమె పరిశీలించారు. ఈ పంట నమోదు ప్రక్రియను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి రైతు సేవా కేంద్రంలో తప్పనిసరిగా వ్యవసాయ సహాయకులు ఈ పంట చేపట్టాలని ఆదేశించారు.

## వర్షపు నీరు మళ్లింపు

జలుమూరు, సెప్టెంబరు 3(వార్త): రావిపాడు పంచాయతీ యాళ్లపేట గ్రామం వద్ద వర్షపు నీరు నిలిచిపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతు న్నారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక పంచా యతీ కార్యదర్శి సవర చిన్నారావు స్పందించారు. పంచాయతీ సిబ్బందితో మంగళవారం ఆ ఉదయం ఆ నీటిని మళ్లించేందుకు చర్యలు చేపట్టారు.




## నీట మునిగిన పొలాలు.. ఎమ్మెల్యే పరిశీలన



పోలాకి, సెప్టెంబరు3(వార్త): సుసరాం, దండు లక్ష్మీపురం, చిన్నకొవిరిపేట, గుప్పెడుపేట, జోగంపేట గ్రామాల్లో ఇటీవల అకాల వర్షాలకు నీట మునిగిన పొలాలను ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, నరసన్నపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి బలగ ప్రవీణ్‌కుమార్ మంగళవారం పరిశీలించారు. వీరి వెంట జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి యోగ హరి, పోలాకి మండల వీర మహిళ లావేటి బుజ్జమ్మ, టీడీపీ మండల నాయకులు, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నల్లబొడ్లూరు కొండపై మొక్కలు నాటిన జనసేన



మందస, సెప్టెంబరు 3(వార్త): బహడపల్లి పంచాయతీ నల్లబొడ్లూరు కొండపై జనసేన పార్టీ సమన్వయకర్త డాక్టర్ వేగులాడ దుర్గారావు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు పచ్చగా ఉన్న ఈ కొండపై వైసీపీ నాయకులు అక్రమ తవ్వకాలు జరిపారని ఆరోపించారు. దీంతోనే ఈ కొండ బోడిగుండును తలపిస్తోందన్నారు. ఈ కొండపై పర్యావరణ పునరుద్ధరణ ధ్యేయంగా మొక్కలు నాటుతున్నామన్నారు. అప్పట్లో ఈ ప్రాంతానికి ఇచ్చిన హామీని నెరవేర్చుతున్నామన్నారు. పవన్ జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యదర్శి హరీష్‌కుమార్ శ్రీకాంత్, దువ్వాడ వంశీకృష్ణచౌదరి, పందిరి నీలయ్య, రాపాక కేశవ్, మాధవరావు, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## నరసన్నపేటలో విరాళాల సేకరణ




నరసన్నపేట, సెప్టెంబరు 3(వార్త): విజయవాడ వరద బాధితులను ఆదుకోవడానికి అందరూ ముందుకు రావాలని ఎస్ఎఫ్ఐ నాయకుడు గోవిందరావు కోరారు. బాధితుల కోసం మంగళవారం ఆయన నరసన్నపేటలో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎవరికి ఎంత వీలైతే అంత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం మన బాధ్యతగా భావించాలన్నారు. వస్తు, ధన రూపేణా సహాయం అందించాలని కోరారు.

## యథావిధిగా సెల్ఫ్ అసెస్‌స్మెంట్

నరసన్నపేట, సెప్టెంబరు3(వార్త): నరసన్నపేట మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో సెల్ఫ్ అసెస్‌స్మెంట్ మంగళవారం యథావిధిగా జరిగింది. సోమవారం పాఠశాలలకు సెలవు ప్రకటించడంతో ఆ రోజు పరీక్షను వాయిదా వేసిన సంగతి తెలిసిందే. ఆ పరీక్ష ఎప్పుడు నిర్వహించేది త్వరలో వెల్లడిస్తామని నరసన్నపేట ఎంఈవో శాంతారావు తెలిపారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## పేద కుటుంబానికి ఆర్థిక సాయం

మందస, సెప్టెంబరు 3 (వార్త): భైరిసారంగపురానికి చెందిన ఓ పేద మహిళ ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోయింది. దీంతో జన సైనికులు బాధిత కుటుంబానికి రూ.10వేలను మంగళవారం అందజేశారు. పవన్‌కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా చేపట్టిన సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ సాయం చేసినట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు కుప్పాయి గోపారావు, జిల్లా ప్రొగ్రాం కమిటీ మెంబరు సందీప్, మండల ప్రధాన కార్యదర్శి పిన్నింటి వాసు, పైల సాయి, మణి, చలం తదితరులు పాల్గొన్నారు.


బాధిత కుటుంబానికి సాయం అందజేస్తున్న జన సైనికులు

## నరసన్నపేట ఆసుపత్రికి రోగుల తాకిడి



నరసన్నపేట, సెప్టెంబరు3(వార్త): నరసన్నపేటలోని ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. సీజనల్ వ్యాధులు విపరీతంగా పెరిగిపోవడంతో ఆసుపత్రి రోగులతో కిటకిటలాడుతోంది. రోజూ 200 నుంచి 250 వరకు ఓపీలు వస్తున్నాయని వైద్య సిబ్బంది తెలిపారు. రోగులకు మెరుగైన వైద్య సేవలందిస్తున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్ జయశ్రీ తెలిపారు.

## విద్యార్థులకు కంటి పరీక్షలు



నరసన్నపేట, సెప్టెంబరు3(వార్త): మడపాం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం కంటి పరీక్షలు చేపట్టారు. మాకివలస ఆరోగ్య కేంద్ర నేత్ర సహాయ నిపుణులు బాలగంగాధర్ రాజు ఆధ్వర్యంలో 168 మంది విద్యార్థులకు పరీక్షలు చేశారు. 11 మందికి దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించారు. వీరికి ఉచితంగా కళ్లజోళ్లు ఇచ్చేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.

## రాజపురంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం



పోలాకి, సెప్టెంబరు 3(వార్త): పోలాకి మండలం రాజపురంలో మంగళవారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ యువత, ప్రజలు పాల్గొని రోడ్లను, వర్షాల కారణంగా దెబ్బతిన్న పరిసరాలను శుభ్రం చేశారు. పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటామని.. ఆ స్ఫూర్తితోనే ఈ కార్యక్రమం చేశామని ఆ యువకులు తెలిపారు.

## జనసేన జెండా ఆవిష్కరణ

జలుమూరు, సెప్టెంబరు3(వార్త): ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదినం సందర్భంగా జలుమూరు మండ లం, గొటివాడ గ్రామంలో మంగళవారం జనసేన జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి కూరాకుల యాదవ, జిల్లా సంయుక్త కార్యదర్శి వారాది వరలక్ష్మి, పోలాకి మండల అధ్యక్షుడు దండాసి విచ్చేశారు. జలు మూరు మండల అధ్యక్షుడు చిరంజీవి, ఐటీ కోఆర్డినేటర్ వరప్రసాద్, నరసన్నపేట నియోజకవర్గ, మండల ముఖ్య నాయకులు చంద్రశేఖర్, రంజిత్‌కుమార్, శ్రీరామమూర్తి, ఉమామహేష్, శంకర్, చందు, సమీరా(క్రాంతి), సత్య నారాయణ, తిరుపతి, రవికుమార్, శరత్‌బాబు, తారక్ రామారావు, కూర్మారావు, మెట్ట వైకుంఠరావు, శ్రీనివాస రావు, పిర్లా శ్రీను, తంగి కృష్ణ, మల్లిబాబు, రోహిత్, జీఎంఆర్ అప్పన్న, హేమసుందర్, ఉపేంద్ర, జన సైనికులు, వీర మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.



# 'చంద్రబాబుపై సీదిరి విమర్శలు తగవు'



పలాస, సెప్టెంబరు 3(వార్త): ముఖ్యమంత్రి చంద్రబాబుపై మాజీ మంత్రి అప్పలరాజు తప్పుడు విమర్శలు చేయడంపై పలాస తెలుగు తమ్ముళ్లు మండిపడ్డారు. మంగళవారం వారు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు కుత్తుమ లక్షణరావు మాట్లాడుతూ చంద్రబాబుపై మాజీ మంత్రి అప్పల రాజు విమర్శలు.. దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందన్నారు. తుఫాన్‌లో బాధితులను మోకాలి లోతు నీటిలో దిగి పరామర్శిస్తున్న చంద్రబాబును విమర్శించడం ఆయనకు తగదన్నారు. ఉద్దానంలో తిత్లీ తుఫాన్ వచ్చినప్పుడు, పక్కనే విజయనగరంలో పాదయాత్ర చేస్తున్న అప్పటి ప్రతిపక్ష నేత జగన్ ఈ ప్రాంతానికి పరామర్శకు కూడా రాలేదని గుర్తు చేశారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఈ ప్రాంతానికి వచ్చి బాధితులకు మనోధైర్యం చెప్పారని వారు గుర్తు చేశారు. ఇంట్లో ఉండి వరదలు కోసం విమర్శలు చేయడం అన్యాయమని అన్నారు. ఏడు పదులు దాటిన ముఖ్యమంత్రి చంద్రబాబు నీటిలో తిరిగి విజయవాడ వరద బాధితులకు న్యాయం చేస్తున్నారని అన్నారు. అప్పలరాజు పదవి పోయిన మైకంలో విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం మండల నేతలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు సీదిరి పరామర్శ



పలాస, సెప్టెంబరు 3(వార్త): పలాస నియోజకవర్గంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను మంగళవారం మాజీమంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పరామర్శించారు. పలాస మండలం హిమగిరి గ్రామస్తురాలు సవర హారిక, కైజోలా గ్రామస్తుడు తెప్పల కృష్ణమూర్తి, శాసనం గ్రామస్తురాలు నడిముంచి ఈశ్వరమ్మ, బొడ్డపాడు గ్రామస్తుడు మల్లార్పు కూర్మారావు.. ఇటీవల మరణించగా, వారి కుటుంబసభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. వీరి మృతికి తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట వైసీపీ నాయకులు ఉన్నారు.

## వినాయక ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి



నరసన్నపేట, సెప్టెంబరు3(వార్త): గ్రామాలు, పట్టణాల్లో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించేందుకు తప్పనిసరిగా పోలీసుల అనుమతులు పొందాలని నరసన్నపేట సీఐ శ్రీనివాసరావు సూచించారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో పోలాకి, నరసన్నపేట ఎస్ఐలతో మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మండపాలు ఏర్పాట్లు చేసేలా చూడాలన్నారు.

పోలీసు, మున్సిపల్, అగ్నిమాపక, విద్యుత్ శాఖల ఆధ్వర్యం లో ఓ కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి మండపాన్ని తనిఖీ చేయాలని ఆదేశించారు.

## నదీ పరీవాహక ప్రాంతాల పరిశీలన



నరసన్నపేట, సెప్టెంబరు3(వార్త):నరసన్నపేట మండలంలో వంశధార నదికి ఆనుకుని సుమారు 25 కిలోమీటర్లు మేర గ్రామాలు ఉన్నాయని తహసీల్దార్ టి.సత్యనారాయణ తెలిపారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. కలెక్టర్ ఆదేశాల మేరకు నదీ పరీవాహక ప్రాంతాల్లో ఇంజనీరింగ్ సహాయకులతో పాటు సహాయ సర్వేయర్లను బృందాలుగా ఏర్పాటుచేశామన్నారు. వీరు ఆయా ప్రాంతాల్లో ప్రమాద పరిస్థితులను అంచనా వేస్తారని చెప్పారు. మరో తుపాను హెచ్చరికల నేపథ్యంలో చర్యలు చేపడుతున్నామన్నారు.

## తిలారు అండర్ పాస్ వద్ద భారీగా నీరు



జలుమూరు, సెప్టెంబరు 3(వార్త): తిలారు రైల్వే అండర్ పాస్ కింది భాగంలో నీరు నిలిచి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు నెలకొన్నాయి. ప్రయాణికులు, ద్విచక్ర వాహనాలు, కారులు సగం వరకు మునిగే పరిస్థితి ఏర్పడింది. ఆర్ అండ్‌బీ, రైల్వే శాఖ అధికారులు నీరు నిల్వలేకుండా చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.


## పాఠశాలలో పారిశుధ్య పనులు



జలుమూరు, సెప్టెంబరు 3(వార్త): వర్షాలకు జలుమూరు మండలం రామయ్యవలస గ్రామ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నీరు నిలిచిపోయింది. ఈ విషయాన్ని గ్రామస్తులు, జనసైనికులు సచివాలయం సిబ్బంది దృష్టికి తీసుకెళ్లారు. దీంతో పంచాయతీ సెక్రటరీ లక్ష్మణరావు వెంటనే స్పందించి పారిశుధ్య పనులు చేపట్టారు. నీటిని తొలగింపజేశారు. గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడికి సన్మానం

జలుమూరు, సెప్టెంబరు 3(వార్త): జలుమూరు మండలం కరవంజి మోడల్ స్కూల్ టీచర్ గుంట లక్ష్మీనారాయణను యూటీఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం సత్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిశోర్‌కుమార్ మాట్లాడుతూ పదో తరగతి జీవశాస్త్ర మోడల్ పేపర్లను విద్యార్థుల కోసం ఆయన తయారు చేయడం అభినందనీయమన్నారు. ఇవి పబ్లిక్ పరీక్షల సన్నద్ధతకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఆ సంఘ నాయకులు బాబూరావు, శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.





## ఆహార నాణ్యత తనిఖీ

**ఎచ్చెర్ల, సెప్టెంబర్ 3(వార్త):** మౌలిక వసతులు కల్పనకు ప్రత్యేక దృష్టి సారించాలని డైరెక్టర్ ఆచార్య కొక్కిరాల వెంకట ధన బాలాజీ అన్నారు. రాజీవ్ గాంధీ సాంకేతిక వైజ్ఞానిక విశ్వవిద్యాలయం డైరెక్టర్ ఆచార్య బాలాజీ పరిపాలన అధికారి ముని రామకృష్ణతో కలిసి మెస్‌లో ఆహార నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులతో సమావేశం అయి వారి అభిప్రాయాలపై ఆరాతీశారు. మెస్ కమిటీతో సమావేశం నిర్వహించి నాణ్యమైన ఆహారం అందించడం లో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే సూచనలు, సలహాలు అందజేశారు. ఆయన వెంట చీఫ్ మెస్ కోఆర్డినేటర్లు వి.సోమిబాబు, ఆర్.మల్లీశ్వరి, మెస్ కమిటీ సభ్యులు ఉన్నారు.



## మందుబాబులకు అడ్డాగా ప్రభుత్వ భవనాలు

**సంతబొమ్మాళి,సెప్టెంబర్ 3(వార్త):** మండల కేంద్రమైన సంతబొమ్మాళిలోని ప్రభుత్వ భవనాల ఆవరణ మందుబాబులకు అడ్డాగా మారింది. రాత్రయితే రైతు భరోసా కేంద్రం, అంగన్వాడీ కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్, కమ్యూనిటీ హాల్ భవనాల ఆవరణకు మందుబాబులు చేరుకుని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. అక్కడ మందు తాగడంతో పాటు పేకాట ఆడుతున్నారు. ఖాళీ మద్యం బాటిళ్లు అక్కడే పడవేస్తున్నారు. దీనివల్ల ఆయా కార్యాలయాల సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులతో పాటు పోలీసులు నిఘా ఉంచి మద్యం తాగే వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## 5న మాజీ ఎంపీ దొర వర్ధంతి



**పలాస, సెప్టెంబర్ 3(వార్త):** మాజీ ఎంపీ హనుమంతు అప్పయ్య దొర వర్ధంతిని గురు వారం కాశీబుగ్గ కేటీరోడ్‌లో నిర్వహించనున్నట్టు దొర అభిమానులు, కుటుంబ సభ్యులు తెలిపారు. పెద్ద ఎత్తున అభిమానులు తరలిరావాలని వారు కోరారు. 1934లో జన్మించిన అప్పయ్య దొర 1961లో మొట్ట మొదటిసారిగా బెండి సర్పంచ్‌గా పనిచేసారు. 1981లో సమితి ప్రెసిడెంట్‌గా, 1985లో శ్రీకాకుళం జిల్లా పార్లమెంట్ సభ్యునిగా, 1994, 2004లో టెక్కలి నియోజకవర్గ ఎమ్మెల్యేగాను పనిచేశారు. ఏపీ లెజిస్లేటివ్ సబార్డినేట్ కమిటీ చైర్మెన్‌గా, ఏపీ కన్సల్టేటివ్ కమిటీ చైర్మన్‌గా కూడా పనిచేశారు.

# కమిషనర్ సేవలు మరువలేనివి

**పలాస, సెప్టెంబర్3 (వార్త):** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో రెండోసారి 18 నెలలు విధులు నిర్వహించిన కమిషనర్ టి. నాగేంద్రకుమార్ మున్సిపాలిటీకి చేసిన సేవలు మరువలేనివని మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న నాగేంద్ర కుమార్‌కు కొవ్వూరుకు బదిలీ చేయడంతో మంగళవారం మున్సిపల్ సమావేశ మందిరంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. చైర్మన్తో పాటు మున్సిపల్ అధికారులు శాలువ కప్పి సత్కరించి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా చైర్మన్ గిరిబాబు మాట్లాడుతూ నాగేంద్రకుమార్ గతంలో కూడా కరోనా సమయంలో వివత్కర పరిస్థితుల్లో తమ విధులను చిత్తశుద్ధితో నిర్వహించి ప్రజల మన్ననలను పొందారన్నారు. 18 నెలల క్రితం మరోమారు కమిషనర్‌గా ఇక్కడ బాధ్యతలు చేపట్టిన నుంచి ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను క్షణాల్లోనే పరిష్కరించి ప్రజల మెప్పు పొందారన్నారు. ఎన్నో ఏళ్లుగా ఆక్రమణలో ఉన్న ఆంధ్రాబ్యాంకు రోడ్డును ఆక్రమణలను తొలగించి యుద్ధ ప్రాతిపదికన రోడ్డు నిర్మాణం చేపట్టడం ఆయనకు కృషి ఫలితమేనన్నారు. తోటి అధికారులతో ప్రజాప్రతినిధులతో 'సమన్వయం చేసుకొని సమస్యలు పరిష్కారం పైనే ఆయన ప్రత్యేక దృష్టిసారించారని అటువంటి అధికారి బదిలీపై వెళ్లడం బాధాకరమన్నారు. సన్మాన గ్రహీత కమిషనర్ నాగేంద్రబాబు మాట్లాడుతూ పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో రెండుసార్లు కమిషనర్‌గా చేసే అవకాశం దక్కిందని, ఈ విడతలో కె.టి రోడ్డు విస్తరణ, ఆంధ్రాబ్యాంక్ ఆక్రమణలు తొలగించడం వంటి కార్యక్రమాలు చేపట్టగలిగానని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీఈ కనకరాజు, ఏఈ అవినాష్, బీపీవోలు అవ్వలరాజు, అవ్వలస్వామి, మహేష్, అమర్, బెహరాలు పాల్గొన్నారు.



# బాలకామేశ్వరి ఆలయంలో చోరీ

**హిరమండలం, సెప్టెంబరు3 (నేడు న్యూస్):** కొండరాగోలు పంచాయతీ దుర్భలాపురం గ్రామంలోని బాలకామేశ్వర స్వామి ఆలయంలో సోమవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. మంగళవారం ఉదయం పూజలు నిర్వహించుకునేందుకు ఆలయ పూజారి సంతోష్‌బాబు దేవాలయానికి వెళ్లగా తాళాలు పగులగొట్టి ఉండడాన్ని గమనించారు. శివుడు, పార్వతి, నంది గణపతి, శ్రీవల్లి,





సుబ్రహ్మణ్య స్వామి, శ్రీవల్లి దేవసేన, దుర్గాదేవి, శివలింగం, సత్యన్నారాయణ స్వామి ఇత్తడి విగ్రహాలు కనిపించలేదు. దీంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చింతాడ ప్రసాద్, హిరమండలం ఎస్ఐ మహ్మద్ యసీన్‌లు వెళ్లి పరిశీలించారు. గ్రామస్తులు పామెటి జోగారావు, కొర్ను సింహాచలం, గ్రామస్తుల వద్ద నుంచి వివరాలను సేకరించారు. సీఐ, ఎస్ఐలు మాట్లాడుతూ సుమారు 40 కిలోల ఇత్తడి విగ్రహాలు చోరీకి గురైనట్టు గుర్తించామన్నారు. జిల్లా నుంచి క్లూస్ బృందం వచ్చి పరిసరాలను పరిశీలించి వివరాలు సేకరించారు.



## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**శ్రీకాకుళం టౌన్, సెప్టెంబర్ 3(వార్త):** తుఫాన్, భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎల్ ఎన్ పేట ప్రత్యేక అధికారి ఎం.కిరణ్ అన్నారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలు మేరకు మంగళవారం ఎల్ ఎన్ పేట మండలంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదం జరిగాక బాధపడడం కన్నా ముందు జాగ్రత్త చాలా అవసరమన్నారు. వర్షాకాలంలో జ్వరాలు, అతిసారం ప్రబలే అవకాశాలు ఉంటాయని, వరద పరిస్థితిలో ఇది మరింత ఎక్కువగా ఉంటుందని చెప్పారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎల్ఎన్‌పేట ఎంపీడీవో, ఈఓపిఆర్డి, గ్రామ సచివాలయం సిబ్బంది విలేజ్ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్‌లో డిగ్రీ విద్యార్థులు నిలదొక్కుకునేలా శిక్షణ

**పలాస,సెప్టెంబర్ 3(వార్త):** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు భవిష్యత్లో ఉన్నత స్థానాల్లో నిలదొక్కుకొనేందుకు వీలుగా అన్ని విభాగాల్లో శిక్షణ, అవగాహన కల్పించే బోధన జరుగుతుందని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటలక్ష్మి అన్నారు. మంగళవారం డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు దీక్షా ఆరంభ్ ఇండక్షన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పలు అంశాలపై సూచనలు చేశారు. రాబోయే పరీక్షలు సెమిస్టర్ విధానంలో ఉంటాయని అందుకు తగ్గట్టుగా విద్యార్థులు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. కళాశాలలో విద్యార్థులకు సబ్జెక్టులతో పాటు వివిధ పోటీ పరీక్షలు ఎదుర్కొనేలా ఉన్నత ఉద్యోగాలు పొందే విధంగా వర్తమాన పరిస్థితులు ప్రతి రోజు వివరించే కార్యక్రమం ఉంటుందన్నారు. దీంతో పాటు కమ్యూనికేషన్స్ స్కిల్స్, మెంటల్ ఎబిలిటీ వంటి అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కళాశాలలో ఉన్న ఎన్ఎస్ఎస్, క్రీడలు, లైబ్రేరీ వంటి సౌకర్యాలు వినియోగించుకొని ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గణపతి, పిడి డాక్టర్ పి.మధు, లైబేరియన్ నర్సింహులు, ఉపన్యాసకులు హేమాచలం, ప్రసాద్ పాల్గొన్నారు.




# అవగాహనతోనే నేరాల నియంత్రణ

*** గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలపై సమాచారమివ్వండి * సబ్ డివిజన్ అధికారి సీహెచ్ వివేకానంద్**

**శ్రీకాకుళంక్రైం, సెప్టెంబర్3(వార్త):** గ్రామ స్థాయిలో శాంతిభద్రతలకు భంగం కలిగించే వ్యక్తులు, పాత నేరస్థులు, అనుమానిత వ్యక్తులు కదలికలు, మద్యం, గంజాయి, నాటుసారా క్రయ విక్రయాలు, వినియోగం, క్రైమ్ ప్రోన్ ప్రదేశాలు, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహణ సమాచారాన్ని అందించాలని మహిళ పోలీసులకు శ్రీకాకుళం సబ్ డివిజన్ అధికారి వివేకానంద్ సూచించారు. మంగళవారం శ్రీకాకుళం పట్టణంలోని ఆనందమయి ఫంక్షన్ హాల్లో మహిళ పోలీసులతో డీఎస్పీ మాట్లాడారు. వినాయక చవితి ఉత్సవాలు మండపాలు ఏర్పాటు, నిమజ్జనం వివరాలు కమిటీ సభ్యులు మాట్లాడి ఎటువంటి అవాంతరాలు, దుస్సం ఘటనలు జరగకుండా ప్రశాంతంగా వినాయక చవితి ఉత్సవాలు జరిగేలా చూడాలన్నారు. ఉత్సవాల్లో గ్రామాల్లో అల్లరి సృష్టించే వ్యక్తులు వివరాలను ముందస్తుగా గుర్తించి సంబంధిత పోలీసు అధికారులకు తెలపాలని పేర్కొన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, నేరాల నియంత్రణ కృషి చేయాలన్నారు. అసాంఘిక కార్యకలాపాల నిర్వహణపై సమాచారం అందించిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అంకితభావంతో విధులు నిర్వర్తించి, ప్రజలకు, పోలీసులకు మధ్య వారధిగా వ్యవహరించి ప్రజా రక్షణకు, మహిళల భద్రతకు కృషి చేయాలన్నారు. నేరరహిత సమాజం కొరకు బాధ్యత, క్రమశిక్షణతో పనిచేసి జిల్లా పోలీసు శాఖ సేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకువెళ్లాలన్నారు. ప్రతి ఒక్కరూ జాబ్ రూల్స్ పాటిస్తూ ప్రతి విషయాన్ని సంబంధిత పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలని డీఎస్పీ తెలిపారు. ప్రజలతో మంచి సంబంధాలు ఏర్పరచుకొని ఎప్పటికప్పుడు సమస్యలను తెలుసుకొని స్థానిక పోలీసుల దృష్టికి తీసుకురావాలని, డొమెస్టిక్ వైలెన్స్, భూ వివాదాలు, అసాంఘిక కార్యకలాపాలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జాతరలు, పండగలలో నాటుసారా, గంజాయి క్రయ విక్రయాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు పోలీసులకు తెలపాలని సూచించారు. అదేవిధంగా పాఠశాల కళాశాల విద్యార్థులకు గంజాయి అమ్మే వ్యక్తులను గుర్తించాలన్నారు. మహిళలపై జరుగుతున్న నేరాలు, అసాంఘిక కార్యకలాపాలు వల్ల కలిగే దుష్ప్రభావాలు గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాల్లో ప్రశాంతమైన వాతావరణం నెలకొనేలా ప్రతిఒక్కరూ పాటుపడాలని మహిళా పోలీసులకు డిఎస్పీ దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో శ్రీకాకుళం ఒకటవ, రెండవ పట్టణ సిఐలు పైడిపు నాయుడు, ఉమామహేశ్వరరావు, జె ఆర్ పురం సిఐ అవతారం,ఎస్సైలు కృష్ణ ప్రసాద్, వాసుదేవరావు, కృష్ణారావు, శ్రీకాకుళం సబ్ డివిజన్ మహిళ పోలీసులు పాల్గొన్నారు.






జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## పేదలకు అన్నదానం



**పలాస, సెప్టెంబర్ 3(వార్త):** ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లయన్ తమ్మినేని పాపి నాయుడు కుమారుడు కిషన్ జన్మదినం సందర్భంగా లైన్స్ క్లబ్ సారథ్యంలో మంగళవారం ముత్యాలమ్మ కోనేరు నెహ్రూ పార్క్ ఆవరణలో గల ఆంజనేయ స్వామి గుడి వద్ద పేదలకు అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలాస కాశీబుగ్గ మునిసిపల్ మాజీ చైర్మన్ లయన్ వజ్జ బాబురావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు హెచ్. వై.దొర, ప్రధాన కార్యదర్శి తమ్మినేని మాధవరావు, కోశాధికారి నెమలిపురి అప్పారావు, జడ్‌సి రోణంకి హేమాచలం, జాయింట్ సెక్రెటరీ డాక్టర్ కుమార్ నాయక్, లయన్ కెపి రామన్న పాల్గొన్నారు.

# రొయ్యల సాగుదారులతో.. విద్యుత్ అధికారుల.. కుమ్మక్కు

*** చెరువుల వద్ద యమపాశాలుగా విద్యుత్ తీగలు * పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు * ధ్వజమెత్తుతున్న రైతులు * మంత్రి అచ్చెన్న దృష్టికి తీసుకువెళ్లేందుకు సన్నద్ధం**





**సంతబొమ్మాళి, సెప్టెంబర్ 3 (వార్త):** మండలంలో రొయ్యల సాగులో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. రొయ్యల చెరువుల గట్టులపై విద్యుత్ తీగలతో ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ బయటకు పోకకుండా రొయ్యల సాగు యజమానులు విద్యుత్ శాఖ అధికారులు కుమ్మక్కై మౌనం వహిస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. గతంలో రొయ్యల చెరువుల వద్ద విద్యుత్ షాక్‌తో ప్రాణాలు పోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఒక గృహానికి విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలంటే ఎన్నో తనిఖీలు చేసే విద్యుత్ శాఖ అధికారులు రొయ్యల ట్యాంకులకు ట్రాన్స్ ఫార్మర్ పెట్టి కనెక్షన్ ఇవ్వాలంటే భద్రత లేకపోయినా విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్న, పేనల్ బోర్డుకు సరైన భద్రత లేకపోయినా విద్యుత్ కనెక్షన్ ఎలా ఇస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. పేనల్ బోర్డులకు టార్పాలిన్లు చుట్టి ఉండడంతో విద్యుత్ షాక్ ప్రమాదానికి ఎవరు గురవుతారో అని కొంతమందిలో భయాందోళనలు కలుగుతున్నాయి. అక్రమ రొయ్యల చెరువుల సాగుకు విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరా ఇచ్చారని పలువురు బహిరంగ విమర్శలు చేస్తున్నారు. అక్రమ రొయ్యల చెరువుకు విద్యుత్ సరఫరా చేయడంతో దానికి సబ్సిడీ కూడా ఇవ్వడంతో ప్రభుత్వ ఆదాయానికి విద్యుత్ శాఖ అధికారులు గండి కొడుతున్నట్లు తెలుస్తోంది. రొయ్యల చెరువు గట్టులపై విద్యుత్ తీగలను చూస్తే విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. రొయ్యల చెరువులలో విద్యుత్ సరఫరాకు సంబంధించి ఎక్కడ భద్రత కనిపించకపోవడం గమనార్హం. సోమవారం టెక్కలి ఆర్డీవో వి సుదర్శన్ దొర ఈ అక్రమ రొయ్యల చెరువుల సాగును పరిశీలించారు. రొయ్యల చెరువు గట్టుపై విద్యుత్ తీగలు చూసిన ఆయన ఆగ్రహం వ్యక్తం





చేశారు. ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని ప్రశ్నించారు. ఎక్కడికక్కడ భద్రత లేకుండా ముక్క ముక్కలుగా ఉన్న విద్యుత్ తీగలను చూసి తక్షణమే విద్యుత్ శాఖ అధికారులు పరిశీలించి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే అక్రమ చెరువులకు అక్రమ విద్యుత్ సరఫరాపై చర్యలు చేపడతామని అన్నట్లు తెలుస్తోంది.

## విజయవాడకు.. అరసవల్లి పులిహోరా



**అరసవల్లి, సెప్టెంబరు 3 (వార్త):** ఆరోగ్య ప్రదాత సూర్యనారాయణ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం 7 గంటలకు విజయవాడ వరద బాధితులకు స్వామివారి పులిహోర ప్రసాదము 10వేలు పాకెట్లు, పదివేలు వాటర్‌ప్యాకెట్లను వాహనంలో తరలించారు. ఆలయ ఉప కమిషనర్, ఈవో డి.ఎల్.వి.రమేష్ బాబు మాట్లాడుతూ వరద బాధితుల కోసం పులిహోరా ప్రసాదాన్ని తయారు చేయించి పంపించామని తెలిపారు.

## తుఫాన్ నష్టం నివేదిక ఇవ్వండి

(మొదటిపేజి తరువాయి)

రిమార్క్స్ అప్లోడ్ అవ్వాలని, అలాగే సంబంధిత జీపికి మెయిల్ ద్వారా కూడా పంపాలని స్పష్టం చేశారు. కోర్టు కేసుల గురించి ఒక్కరోజు వర్క్ షాప్ నిర్వహించాలని నిర్ణయించారు. తప్పులు లేని ఓటరు జాబితా తయారు చేయాలని, బీ.ఎల్.ఓలు ఇంటింటికి వెళ్లి విచారణ చేయాలన్నారు. ఈ పంట నమోదుకు సెప్టెంబర్ 15 వరకు మాత్రమే సమయం ఉందని, ఈ లోగా పంట వివరాలు నమోదు చేయాలని, ఎరువుల కొరత అనే మాట వినిపించరాదన్నారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, జిల్లాలో అక్టోబర్ 2 నాటికి అన్నీ పూర్తి కావాలని అధికారులకు స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖపై మాట్లాడుతూ జ్వరాలు అదుపులోకి రావకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. డెంగీ కేసులు నమోదు కారాదని, రోగ నిర్ధారణకు అవసరమైన కిట్లు కొనుగోలు చేయాలని ముఖ్యంగా పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కాన్ఫరెన్స్ లో జిల్లా రెవిన్యూ అధికారి అప్పారావు, జిల్లా పరిషత్ సీఈవో ఎం.వెంకటేశ్వరరావు, ఐసిడిఎస్ పీడీ బి.శాంతిశ్రీ, జిల్లా వ్యవసాయ శాఖాధికారి కే.శ్రీధర్, ఉద్యానవన శాఖాధికారి ప్రసాద్, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు జయరాజు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి బి.మీనాక్షి అన్ని మండల తహశీల్దార్లు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.



## వసతి గృహ నిర్మాణానికి స్థల పరిశీలన

**హిరమండలం, సెప్టెంబరు 3 (వార్త):** ప్రధాన మంత్రి జంగటి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పిఎం జన్మాన్) వసతి గృహాల నిర్మాణాలకు అవసరమైన స్థలాన్ని టెక్కలి ఆర్డీవో బి.సుదర్శన దొర, తహశీల్దార్ బి.వెంకట రమణలు పరిశీలించారు. మంగళవారం గొడియాపాడు సర్వే నెంబర్ 76లో ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ జిల్లాలో టెక్కలి డివిజన్ పరిధిలో పాతపట్నం మండలంలో కోడూరు, హిరమండలం మండలంలో గొడియాపాడు గ్రామాలకు ఈ పథకాలు మంజూరయ్యాయన్నారు.

## పొలంబడితోనే అధిక దిగుబడులు




**హిరమండలం, సెప్టెంబరు 3 (వార్త):** పొలంబడితోనే రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి బి.సంధ్య అన్నారు. మంగళవారం కిట్టాలపాడు గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వ హించారు. సంబంధిత రైతులకు పొలంబడిపై అవగాహన కల్పించారు. రైతులు అదనపు ఆదాయం పొందేందుకు గాను పొలంగట్లుపై బంతి మొక్కలు రైతులతో నాటడం జరిగిందన్నారు. పక్షుల వలన పంటలు నాశనం చేయకుండా ఉండేం దుకు పొలంలో చివరి భాగంలో వసతి ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతీ 20 రోజుల కొకసారి స్థావరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పంట గట్లపై బంతినారు వేయటం వలన పంటలకు వ్యాధులు సంభవించకుండా ఉండేందుకు తోడ్పడతాయని, దీంతో పాటు అదనపు ఆదాయం కూడా వస్తుందన్నారు.

## తాగునీటికి ఇబ్బందుల్లేకుండా చర్యలు



**హిరమండలం, సెప్టెంబరు 3 (వార్త):** హిరమండలం మేజర్ పంచాయతీ పరిధిలో ప్రజలు తాగునీటికి ఇబ్బందుల్లేకుండా చర్యలు చేపడుతున్నట్లు సర్పంచ్ దేవుదల సుందరమ్మ అన్నారు. మంగళవారం సుభలాయ్ గ్రామంలో రక్షిత మంచినీటి పథకం నుంచి సరఫరా అవుతున్న తాగునీటి కుళాయిని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఈవో వి.శ్రీరామచంద్రమూర్తి, జూనియర్ సహాయకులు అనకాపల్లి నర్సింగరావు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు అంధవరపు వెంకటసురేష్, పిన్నింటి రామారావు, అప్పలరెడ్డి, మాధవరెడ్డి పాల్గొన్నారు.

## దోషులను కఠినంగా శిక్షించాలి

**హిరమండలం, సెప్టెంబరు 3 (వార్త):** కలకత్తాలో డ్యూటీలో ఉన్న జూనియర్ వైద్యాధికారి మౌమితపై జరిగిన అత్యాచారం చేసిన దోషిని కఠి నంగా శిక్షించాలని ఆశ యూనియన్ కె.జ్యోతి, పూర్ణిమ, రాజేశ్వరి, భాగ్యలక్ష్మిలు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఆశా కార్యకర్తలతో నిరసన చేపట్టారు.ఈ మేరకు వారు మాట్లాడుతూ బెంగాల్ ప్రభుత్వం అసలు దోషులను దాచి పెడుతూ ఒక్కరినే అరెస్ట్ చేయటం దుర్మార్గమన్నారు.మహిళలకు ఎక్కడా రక్షణ లేకుండా పోతుందని,కనీసం ప్రభుత్వాలు కఠినమైన చర్యలు తీసుకోవాలని,మహిళలకు,ఆడపిల్లలకు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు అప్పలమ్మ, కుమారి, రమణమ్మ పాల్గొన్నారు.



Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413